క్లుప్తంగా

పరామర్శ



వెంకటరమణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె : జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు కాలికి గాయమై చికిత్స అనంతరం రాయచోటిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డిలు మంగళవారం పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

సస్యరక్షణ చర్యలతో దిగుబడులు

లక్కిరెడ్డిపల్లి : మామిడిలో పూత, పిందె సమయంలో సస్యరక్షణతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానశాఖ అధికారిణి నాగమణి పేర్కొన్నారు. మండలంలోని బి.యర్రగుడి, కోనంపేట గ్రామాలలో మామిడిపూత, పిందె సమయంలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆమె వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు జయరాణి, ఏఓ రమేష్ బాబు, ఏఈఓ కెరోలినా, అనూష, సిబ్బంది సుధ, హరిత, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్ తనిఖీ

పెనగలూరు : మండలంలోని కొండూరు అంగన్‌వాడీ సెంటర్‌ను ఎంపీడీఓ విజయారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్న వస్తువులను, ఆహార పదార్థాలను వారు పరిశీలించారు. అలాగే రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు



ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ

వీరబల్లి : మండలంలోని దిగువరాచపల్లి పంచాయతీలోని పెద్దహరిజనవాడ ప్రాథమిక ఉన్న పాఠశాలకు ఆ గ్రామ సర్పంచ్ సిద్దవటం నాగులమ్మ ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ప్లాంట్‌ను మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీపీ రాజేంద్రనాథరెడి, వీరనాగిరెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధులతో ఆర్‌ఓ ప్లాంట్‌ను విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

శివయ్య ప్రసాదం.. మూగజీవులకు ఆహారం




రాపూరు ఘాట్‌లో వానరాలకు పండ్లను అందిస్తున్న దృశ్యం

రాజంపేట టౌన్ : కార్తిక మాసం సందర్భంగా వందలాది మంది భక్తులు శివాలయాలకు తరలి వచ్చి దీపాలను వెలిగించి స్వామివారికి పండ్లు, పిండి పదార్థాలను ప్రసాదంగా ఉంచుతారు. వాటిని ఆలయాల వద్దనే వదిలి వెళ్తుండటంతో పండ్లు నిరుపయోగం కాకూడదని పట్టణంలోని ఈడిగపాళెంకు చెందిన నరసింహ అనే ఎలక్ట్రీషియన్‌తో పాటు చిరువ్యాపారులైన నరసింహులు, సురేంద్ర, రమణ, నరసయ్య, హరి, సుబ్రమణ్యం, షఫీ భావించారు. దీంతో పట్టణంలోని శివాలయంలో భక్తులు ఉంచిన పండ్లను సేకరించి మంగళవారం ప్రత్యేక వాహనంలో రాపూరు ఘాట్‌లోని అటవీ ప్రాంతంలో దారి వెంబడి ఉండే వానరాలకు అరటి, చీనీ పండ్లను ఆహారంగా పెట్టారు.

బాల్య వివాహాలు చేస్తే శిక్ష

రాయచోటి అర్బన్ : విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన తప్పనిసరి అని వన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్ షీమా అంజుమ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రాజు జూనియర్ కళాశాల విద్యార్థులకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అనుబంధమైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, పోక్సో, పోష్ చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిషిద్ధమన్నారు. ఉల్లంఘించిన వారికి శిక్ష తప్పదన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహనను కల్పించుకుని తమనుతాము రక్షించుకోవాలంటూ కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్ నారాయణ, వన్‌స్టాప్ సెంటర్ సెక్యూరిటీ శ్రావణి, సోఫీలు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించాలి



గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీపీ

వీరబల్లి : ప్రజలందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని మండల ఎంపీపీ జి.రాజేంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వీరనాగిరెడ్డిలు తెలిపారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గుర్రప్పగారిపల్లి క్రాస్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అలానే దిగువరాచపల్లి పంచాయతీలోని పెద్ద హరిజనవాడలో, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

• ఒకవైపే చూశారు.. మరో వైపు మరిచారు!



సబ్‌కలెక్టర్ కార్యాలయం వైపు మొక్కలను తొలగించని అధికారులు



క్రిష్ణానగర్‌వైపు ఉన్న పిల్లర్లపై మొక్కలను తొలగించిన దృశ్యం

కొన్నేళ్ల క్రితం వచ్చిన ఓ తెలుగు సినిమాలో ఒకవైపే చూడు.. రెండవ వైపు చూడాలనుకోకు.. అన్న డైలాగ్ బాగా పాపులర్ అయింది. కాగా మున్సిపల్‌శాఖ సిబ్బందికి ప్రస్తుతం ఆ డైలాగ్ గుర్తుకు వచ్చినట్లువుంది. ఇదిలావుంటే ఈనెల 4వ తేదీ 'సాక్షి' దినపత్రికలో 'పొంచి వున్న ప్రమాదం' అన్న శీర్షికతో వెలువడిన వార్తకు అధికారులు స్పందించి, రాజంపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి పిల్లర్లపై ఏపుగా పెరుగుతన్న చెట్లను తొలగింప చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే సిబ్బంది క్రిష్ణానగర్ వైపు ఉన్న పిల్లర్లపై ఉన్న చెట్లను మాత్రమే తొలగించి సబ్ కలెక్టర్ కార్యాలయం వైపు ఉన్న పిల్లర్లపై ఉండే చెట్లను తొలగించకుండా అలాగే వదలి వేయడంతో పట్టణ ప్రజలు పెదవి విరుస్తున్నారు. అధికారులు స్పందించకుంటే సమస్యను సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆర్‌ఎస్‌రోడ్డు ప్రాంత వాసులు తెలిపారు. – రాజంపేట టౌన్

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



మండల కేంద్రంలోని గాదెల వెంకటాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మలుపు వద్ద 33 కేవీ సబ్ స్టేషన్‌కు వెళ్లే ప్రధాన విద్యుత్ స్తంభానికి తీగజాతి మొక్కలు అల్లుకోవడంతో ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో ప్రధాన రహదారి పక్కనే ఉన్న స్తంభానికి విద్యుత్ సరఫరా అయ్యి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. కావున ఏదైనా ప్రమాదం సంభవించక ముందే అధికారులు స్పందించి విద్యుత్ స్తంభానికి ఉన్న తీగలను తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

– ఓబులవారిపల్లె

పరిపాలనా వ్యవస్థకు రాజ్యాంగమే మూలం



రాయచోటి టౌన్ : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి



రాజంపేట టౌన్ : అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆకేపాటి, పోలా



రైల్వేకోడూరు అర్బన్ : పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

- భావితరాలకు రాజ్యాంగం విలువను తెలియజేయాలి
- రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్. అంబేడ్కర్‌కు నివాళి అర్పించిన వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు

రాజంపేట టౌన్ : ప్రపంచ దేశాల్లోకెల్లా భారత రాజ్యాంగం మహోన్నతమైనదని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఆర్ అండ్‌బీ బంగ్లా వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆకేపాటి మాట్లాడుతూ రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల పాటు కసరత్తు చేసి అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనదేశానికి అందించిన గొప్ప మేధావి అంబేడ్కర్ అని తెలిపారు. మన పరిపాలనా వ్యవస్థకు రాజ్యాంగమే మూలాధారమన్నారు. స్వాతంత్ర్యం నాటికి పలు సంస్థానాలుగా ఉన్న మన దేశ పరిస్థితులను గమనించి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అంబేడ్కర్ ఎంతో మహోన్నతంగా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అంబేడ్కర్ నేతృత్వంలో రూపొందించిన భారత రాజ్యాంగాన్ని అనేక దేశాలు ఆదర్శంగా తీసుకొని అనుకరిస్తున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. దేశంలో విభిన్న కులాలు, మతాలు, జాతులు ఉన్నప్పటికీ లౌకిక రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన మహోన్నతమైన వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, కాకతీయ విద్యాసంస్థల అధినేత పోలా వెంకటరమణారెడ్డి, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జెనుగు కృష్ణారావుయాదవ్, దండు గోపి, వద్దే రమణ, పాపినేని విశ్వనాథరెడ్డి, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ రాముయాదవ్, మిర్యాల సురేఖ, కౌన్సిలర్లు కూండ్ల రమణారెడ్డి, సనిశెట్టి నవీన్‌కుమార్, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు దాసరి పెంచలయ్య, జీవీ సుబ్బరాజు, గోవిందు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి బలం భారత రాజ్యాంగం

రాయచోటి టౌన్ : ప్రజాస్వామ్యానికి బలం భారత రాజ్యాంగమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషాతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తయిందని చెప్పారు. ప్రతి వ్యక్తికి న్యాయం, సమాన హక్కులు నిర్ధారించడం రాజ్యాంగం వలనే సాధ్యమైందన్నారు. జాతీయ ఐక్యత, సమగ్రతకు ఇది శక్తివంతమైనదన్నారు. ప్రాథమిక బాధ్యతలను ప్రతి ఒక్కరూ నిర్వర్తించాలన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించి స్వేచ్ఛను కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాతను స్మరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజూర్‌రహిమాన్, గాలివీడు వైస్ ఎంపీపీ మిట్టపల్లె యదుభూషణ్‌రెడ్డి, కౌన్సిలర్లు కొలిమి చాన్‌బాషా, గౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, నాయకులు జాకీర్, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్, రియాజ్, జానం రవీంద్ర యాదవ్, రియాజూర్ రహిమాన్, బీసీ సెల్ శిబ్యాల విజయ భాస్కర్, నవాజ్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో..

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు మండలంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను ప్రతి ఒక్కరం ఆదర్శంగా తీసుకొని నవసమాజ నిర్మాణానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు సర్పంచ్ బుడుగు శివయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు సీహెచ్ రమేష్, పార్టీ సంయుక్త కార్యదర్శి మండల నాగేంద్ర, జెడ్పీ మాజీ సభ్యురాలు రాజేశ్వరీ, కొరెడ్డి సిద్దయ్య, కొరముట్ల శేఖర్, రమణ, జి.రమేష్, సిద్దయ్య, తుమ్మల సురేష్, ముత్తయ్య, రఘు, శంకరయ్య, భాస్కర్, కరిముల్లా, విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పాటుపడండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆకేపాటి

సిద్దవటం : ఎన్నికలు అయిపోయాయని, రాజకీయాలతో పనిలేదని, ఇక గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని సిద్దవటం మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి హాజరై మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజాప్రతినిధులతోపాటు అధికారులు తప్పనిసరిగా సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలపై చర్చ జరిగి అవి పరిష్కారం అవ్వాలంటే మండల సమావేశం కీలకమన్నారు. ప్రధానంగా ఈరోజు వైద్యాధికారులు సమావేశానికి గైర్హాజరవ్వడం బాధాకరమన్నారు. ఆస్పత్రులలో వైద్యుల నిర్లక్ష్యంపై ఫిర్యాదులందాయని చెప్పారు. వైద్యశాఖ అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓకు సూచించారు. మన రాజ్యాంగం నిర్మించి 75 సంవత్సరాలైన సందర్భంగా సభ తరఫున రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లను నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇతర మండలాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని, అయితే సిద్దవటంలో సీసీ రోడ్లు నిర్మించలేదని మాధవరం-1 సర్పంచ్ జానకిరామయ్య సభ దృష్టికి తెచ్చారు. దీనిపై ఎంపీడీఓ ఫణీరాజకుమారి స్పందిస్తూ ఎస్టిమేషన్ వేయించి జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మేరువ మల్లేశ్వరి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎంపీడీఓ కార్యాలయ ఏఓ మృతి



లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఏఓగా విధులు నిర్వహిస్తున్న గురుప్రసాద్ (58) మంగళవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. దీంతో మండలంలోని ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రోజులాగే కార్యాలయానికి హాజరైన ఆయన ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో మాట్లాడుతూ ఉన్నట్టుండి టేబుల్ పైనే గురుప్రసాద్ కుప్పకూలిపోగా వెంటనే సిబ్బంది 108 ద్వారా హుటాహుటిన లక్కిరెడ్డిపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గురు ప్రసాద్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది శోకసముద్రంలో మునిగిపోయారు. అనంతరం కార్యాలయ సిబ్బంది గురుప్రసాద్ భౌతిక కాయం వద్ద నివాళులు అర్పించారు. ఎంపీడీఓ కార్యాలయ ఏఓ గురుప్రసాద్ హఠాన్మరణం నమ్మలేకపోతున్నామని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జెడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్‌లు పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రిలో వారు అధికారి భౌతిక కాయానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి

చిట్వేలి : రైల్వేకోడూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చిట్వేలి మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రూపానందరెడ్డిల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పంచాయతీలలో రోడ్ల పనులు సాగుతున్నాయన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ



విచారణ జరుపుతున్న పీడీ వెంకటరత్నం

పెనగలూరు : మండలంలోని కొండూరు ఫీల్డ్ అసిస్టెంట్‌పై పీడీ వెంకటరత్నం నాయుడు, ఏపీడీ ప్రతాప్, ఎంపీడీఓ విజయారావులు మంగళవారం విచారణ చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి అధిక కూలీలు పెట్టారంటూ ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టినట్లు వారు తెలిపారు. విచారణలో ఎలాంటి అవకతవకలు జరగలేదని పేర్కొన్నారు. అలాగే మాకు ఈ ఫీల్డ్ అసిస్టెంటే కావాలని గ్రామస్తులు కోరినట్లు తెలియజేశారు.

కమనీయం.. సాములోరి కల్యాణం



కల్యాణ మహోత్సవాన్ని జరిపిస్తున్న పురోహితులు

రాజంపేట టౌన్ : పట్టణంలోని గాంధీసర్కిల్‌లో మంగళవారం రాత్రి శ్రీ దేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి, శివపార్వతుల కల్యాణోత్సవం కమనీయంగా సాగింది. ప్రముఖ పురోహితులు శశిధర్ స్వామి నేతృత్వంలో జరిగిన ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. తొలుత కల్యాణ ఉత్సవ మూర్తులను అలంకరించి వేదికపై కొలువుదీర్చారు. అనంతరం పురోహితులు శాస్త్రోక్తంగా కల్యాణ వేడుకను జరిపించారు. అంతకుముందు ఎదుర్కోళ్లను నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంచిపెట్టడంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఖాళీ బిందెలతో నిరసన



నిరసన తెలుపుతున్న మహిళలు

సిద్దవటం : మండలంలోని జంగాపల్లె గ్రామ పంచాయతీ వెలుగుపల్లె గ్రామంలో గత 20 రోజులుగా తాగునీరు రావడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు వెలుగుపల్లె గ్రామానికి చెందిన మహిళలు మంగళవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా తాగునీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. పొలాల్లోని బోరు నీరు తెచ్చుకుని తాగుతున్నామన్నారు. సమస్య పరిష్కరించకుంటే సచివాలయం వద్ద నిరసన తెలుపుతామంటూ వారు హెచ్చరించారు.

పవిత్ర గ్రంథం.. రాజ్యాంగం



రాజంపేట : ఏయూలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

స్వాతంత్ర్య భారతానికి దశాదిశను చూపించింది రాజ్యాంగం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మూడు నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేడ్కర్ చూపిన దార్శనికతను కొనియాడారు. అన్ని మతాలు తప్పక ఆచరించే.. అనుసరించే ఒక పవిత్ర గ్రంథం రాజ్యాంగం అంటూ అభివర్ణించారు. అణగారిన వర్గాలకు హక్కులు అందించడం నుంచి వ్యవస్థల పని నిర్దేశనం వరకు ఎంతో దూరదృష్టితో అంబేడ్కర్ రాజ్యాంగంలో వివరించారన్నారు. భవిష్యత్ తరాలు రాజ్యాంగ విలువ తెలుసుకొని పాటించాలని చెప్పారు. అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. అంతకుముందు డా. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. – సాక్షి, నెట్‌వర్క్



పెనగలూరు : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న హాస్టల్ విద్యార్థులు, వార్డన్



సుండుపల్లె : జై భీమ్ అంటూ నినాదాలు చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు



రాయచోటి అర్బన్ : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..



రాయచోటి : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



ఓబులవారిపల్లె : రాజ్యాంగ విలువలను తెలియజేస్తున్న మల్ రెడ్డి



పుల్లంపేట : అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



రామాపురం : నీలకంఠ్రావుపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో..



నందలూరు: డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద..



రైల్వేకోడూరు: నివాళులు అర్పిస్తున్న దళిత నాయకులు

సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

సిద్దవటం : రైతులు వరిలో సస్యరక్షణ చర్యలు సకాలంలో చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) కె.రమేష్‌రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని టక్కోలి రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఉదయం క్షేత్ర సందర్శన, తదుపరి గ్రామ సభ నిర్వహించామన్నారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి ప్రతి రైతుకు వివరించాలని వ్యవసాయ సహాయకులకు సూచించామన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పుల్లంపేట : వాయుగుండం ప్రభావంతో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుల్లంపేట డీటీ లక్ష్మీ ప్రసన్న అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రజలు అత్యవసరమైతే తప్పా ఇంటి నుంచి బయటకు రావద్దని సూచించారు.

మహారాజరాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి గారి కోర్టు(జూనియర్ డివిజను) రాజంపేట
ఎస్.ఓ.పి. నెంబర్: 4/2024

1) గురిజపాటి వేణుగోపాల్ తండ్రి లేట్ సోమయ్య, వయస్సు 57 సంవత్సరాలు, ప్రభుత్వ ఉద్యోగి, నివాసము డోరునెం: 5/205, కొలిమి వీధి, సియస్ఐ చర్చి దగ్గర, రాజంపేట టౌన్ మరియు మండలము, అన్నమయ్య జిల్లా.
2) రాచిన్ల ధనలక్ష్మి భర్త బాల మునెయ్య, తండ్రి గురిజపాటి సోమయ్య, వయస్సు 55 సంవత్సరాలు, హౌస్ వైఫ్, నివాసము డోరునెం: 2/171, మెయిన్ బజార్ ఒంటిమిట్ట మండలము, కడప జిల్లా.
3) గద్దం శ్రీదేవి భర్త జి.వెంకటకృష్ణ, తండ్రి లేట్ గురిజపాటి సోమయ్య, వయస్సు 50 సంవత్సరాలు, హౌస్ వైఫ్, నివాసము డోరునెం: 2/134-2, మారుతీనగర్, కడప సిటీ మరియు జిల్లా.
4) పంటిటి వెంకట క్రిష్ణ చైతన్య తండ్రి లేట్ పంటిటి శ్రీనివాసులు, తల్లి లేట్ పంటిటి మణి, వయస్సు 35 సంవత్సరములు, నివాసము డోరునెం: 5/172, కొలిమి వీధి, రాజంపేట టౌన్ మరియు మండలము, అన్నమయ్య జిల్లా
5) పంటిటి హేమలత తండ్రి లేట్ పంటిటి శ్రీనివాసులు, తల్లి లేట్ పంటిటి మణి, వయస్సు 33 సంవత్సరములు, నివాసము డోరునెం: 5/172, కొలిమి వీధి, రాజంపేట టౌన్ మరియు మండలము, అన్నమయ్య జిల్లా ...పిటీషనర్లు
VS
నిల్ ...రెస్పాండెంట్స్
నోటీసు
పైన చెప్పిన పిటీషనర్లు గురిజపాటి వెంకటసుబ్బమ్మ యొక్క వారసులు వాళ్లే యని గురిజపాటి వెంకటసుబ్బమ్మ పేరుతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్ రాజంపేట లాకర్ నం.7/8 ఆపరేషన్ చేయుటకు పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు యున్న ఎడల 5.12.2024 వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో స్వయంగా కానీ, లేదా వకీలు ద్వారా కానీ మనవి చేసుకోవలయును. లేనంతట ఏకపక్షంగా తీర్మానించబడును.
//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//
పి.యస్.శ్రీనివాసులు పిటీషనర్ తరపు అడ్వకేటు, రాజంపేట.